క్లుప్తంగా

మహానందిలో నేడు హుండీ కానుకల లెక్కింపు

మహానంది: దేవస్థానంలో గురువారం హుండీ కానుకల లెక్కింపు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ కాపు చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ శ్రీ కామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వర స్వామి వారి ఆలయాలతో పాటు కోదండ రామాలయం, వినాయక నంది ఆలయం, అన్నప్రసాదం, గోసంరక్షణ విభాగాల్లోని హుండీ కానుకల లెక్కింపు ఉంటుందన్నారు. స్థానిక అభిషేకం మండపంలో జరిగే లెక్కింపు కార్యక్రమానికి సిబ్బంది హాజరు కావాలని సూచించారు.

ఆకట్టుకున్న సైన్స్‌ఫేర్



విద్యార్థులు రూపొందించిన కొండారెడ్డి బురుజు నమూనా

వెలుగోడు: పట్టణంలో లిటిల్ ఏంజిల్స్ ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫేర్ విద్యార్థులను ఆకట్టుకుంది. ప్రదర్శనను ఎంఈవో బ్రహ్మంనాయక్ బుధవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి సైన్స్ పట్ల ఆసక్తి కల్పించడం అభినందనీయమన్నారు. కరస్పాండెంట్ డాక్టర్ ఎం ఎఫ్ ఇమ్మానియేల్, ఏవో ప్రశాంతి, ఉపాధ్యాయులను అభినందించారు.

నేడు ఎదురుపాడులో ఆధార్ క్యాంప్

కొత్తపల్లి: ఎదురుపాడు గ్రామ సచివాలయంలో గురువారం ఆధార్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం బుధవారం తెలిపారు. మండలంలోని ఎదురుపాడు, కొక్కెరంచ, జడ్డువారిపల్లె, నాగంపల్లి గ్రామాల ప్రజలకు ఎదురుపాడు గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఆధార్‌కార్డులో చేర్పులు, మార్పులు ఉంటే చేసుకోవాలన్నారు.

తెగుళ్ల నివారణతో అధిక దిగుబడులు



తెగుళ్ల నివారణపై రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

నందికొట్కూరు రూరల్ : తెగుళ్ల నివారణతో అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా ఏరువాక కేంద్రం ప్రిన్సిపల్ సైంటిస్ట్ రామకృష్ణారావు తెలిపారు. బుధవారం మండలంలోని మల్యాల, అల్లూరు గ్రామాల్లో వ్యవసాయశాఖ అధికారి షేక్షావలి, వీఏఏలతో కలిసి మినుము పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వారు మాట్లాడుతూ ప్రస్తుతం మినుము పంటలో కాండపు ఈగ తెగులు ఆశించి నష్టం చేస్తున్నట్లు గుర్తించారు. నివారణకు రైతులు మోనోక్రోటోపాస్ 1.6 మి.లీ, ఎసిఫేట్ 1.5గ్రా లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు.

ప్రయాణికుల క్షేమమే ధ్యేయం

ఆత్మకూరు: ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం ప్రధాన లక్ష్యమని ఆత్మకూరు ఆర్టీసీ డిపో మేనేజర్ మహేంద్రుడు పేర్కొన్నారు. స్థానిక ఆర్టీసీ డిపోలో ఈ ఏడాది జనవరిలో అత్యధికంగా ఓఆర్, కేఎంపీఎల్ సాధించిన డ్రైవర్లు, కండెక్టర్లకు అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థకు ఆదాయాన్ని తెస్తున్న ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నానన్నారు. అత్యధిక ఆదాయం తెచ్చిన కండెక్టర్లు నాగన్న,రెడ్డి, స్వామి, ముర్తుజాబీ, బాషా, రూపారాణి, ప్రతాప్, డ్రైవర్లు అత్యధిక కేఎంపీఎల్ సాధించిన శివారెడ్డి, పీఆర్‌సీ రెడ్డి, వలి, దర్గయ్య, మధుసూదన్, నాయక్‌లకు ప్రోత్సాహక బహుమతులు, ప్రశంసాపత్రం అందజేశారు.

'బీజేపీకి మద్దతు ఇచ్చే పార్టీలను ఓడిస్తాం'

నందికొట్కూరు: బీజేపీకి మద్దతు ఇచ్చే పార్టీలను ఓడిస్తామని సీపీఐ జిల్లా నాయకులు రఘురామమూర్తి, రమేష్‌బాబు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దేశంలో నరేంద్రమోదీ ప్రభుత్వం రాష్ట్రానికి చేసిందేమి లేదన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా మోసం చేసిందని మండిపడ్డారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమ కోసం ఎలాంటి కృషి చేసిందో చెప్పాలని నిలదీశారు. ఢిల్లీలో రైతులపై విచక్షణ రైతంగా దాడులకు పాల్పడుతోందన్నారు. నాయకులు రజితమ్మ, మహానంది, వినోద్ పాల్గొన్నారు.

పరామర్శ

నందికొట్కూరు రూరల్: మండలంలోని నాగటూరు గ్రామానికి చెందిన రుక్మిణమ్మ అనే మహిళ అనారోగ్యంతో బాధపడుతూ కర్నూలులోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. విషయం తెలుసుకున్న శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి, వైఎస్సార్‌సీపీ గ్రామనాయకుడు పబ్బతిరవి అక్కడికి వెళ్లి ఆమెను పరామర్శించి, బాగోగులను గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు.

వలంటీర్ల సేవలు అభినందనీయం



వలంటీర్‌కు పురస్కారం అందజేస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి

శ్రీశైలంప్రాజెక్ట్: సంక్షేమ పథకాల అమలులో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న వలంటీర్ల సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక రెడ్ల కల్యాణ మండపంలో శ్రీశైలం మండలంలోని నాలుగు సచివాలయాల పరిధిలో ఉత్తమ సేవలు అందించిన ఐదుగురు వలంటీర్లకు సేవారత్న అవార్డు నగదు పురస్కారం అందించారు. సేవారత్న అవార్డులకు ఎంపికైన ఝాన్సీ, కరీం, రవినాయక్, శివకుమార్,రాజేష్‌ను ఎమ్మెల్యే అభినందించారు. నిజాయితీ సేవలందిస్తున్న వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని, జగనన్న చేస్తున్న మేలును ప్రజలందరికీ వివరించాలన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను మళ్లీ సీఎంగా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజలు, సమస్యలు గుర్తుకొచ్చే నాయకులను పట్టించుకోవద్దని, నిత్యం మీ మధ్యనే తిరుగుతున్న వైఎస్సార్‌సీపీని మరోమారు ఆదరించాలని కోరారు. సంక్షేమ పథకాలతో పాటు నియోజవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దామని, అభివృద్ధి పనులు ఇంతకు ముందెన్నడూ జరగనంతగా చేపట్టామన్నారు. శ్రీశైలం మండలంలో 5వేలకు పైగా ఎకరాల మల్లికార్జునస్వామి భూమిని అటవీశాఖ నుంచి విముక్తి కల్గించామని, సున్నిపెంటను అభివృద్ధి పథంలో నిలిపామన్నారు. పార్టీ నియోజకవర్గ నాయకుడు శిల్పాభువనేశ్వరరెడ్డి , ఎంపీడీఓ మోహన్‌కుమార్, పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి ఎంఏ.రజాక్, మండల అధ్యక్షుడు జింకా.గుండయ్య యాదవ్, నాయకులు భరత్‌రెడ్డి,ప్రవీణ్ దివ్యతేజ, పాపారావు, జి.లక్ష్మీదేవి పాల్గొన్నారు.



వలంటీర్లను సన్మానించిన డాక్టర్ దార సుధీర్, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి

వలంటీర్ల సేవలు వెలకట్టలేనివి

నందికొట్కూరు: ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తున్న వలంటీర్ల సేవలు వెలకట్టలేనివని వక్తలు పేర్కొన్నారు. వారి సేవలను గుర్తించి ప్రభుత్వం ప్రోత్సాహక బహుమతులు అందజేసి సత్కరిస్తోంది. ఇందులో భాగంగా బుధవారం స్థానిక కేవీఆర్ గార్డెన్‌లో వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దార సుధీర్, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి వలంటీర్లను సన్మానించి పురస్కారాలు అందజేశారు. వారు మాట్లాడుతూ జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుంటే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని చెప్పారు. ప్రభుత్వం చేస్తున్న మేలును వలంటీర్లు ప్రజలకు వివరించాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ కిషోర్, వైస్ చైర్మన్ ప్రశాంతి, కౌన్సిలర్లు హామీద్, లాలు, రాధిక, అశోక్, సురేష్, చాంద్‌బాషా, రవూఫ్, కో ఆప్షన్ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, మెప్మా శాంతకుమారి, వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ సభ్యుడు ఉస్మాన్‌బేగ్, నాయకులు జబ్బార్, రామకృష్ణ, డాక్టర్ ఆర్ట్ శ్రీను, కుర్వ శ్రీను, రమేష్, రాజు పాల్గొన్నారు.

టీడీపీని మరోసారి సాగనంపండి



నందికొట్కూరులోని 3వ వార్డులో మహిళలతో మాట్లాడుతున్న డాక్టర్ దార సుధీర్

నందికొట్కూరు: తెలుగుదేశం పార్టీని మరోసారి ఇంటికే సాగనంపాలని, ప్రజలందరికీ మేలు చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించి సీఎంగా గెలిపించుకుందామని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దార సుధీర్ పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం పట్టణంలోని 3వ వార్డులో సాయంత్రం మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల ఆత్మీయ పలకరింపు కార్యక్రమం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు మోసపూరిత మాయ మాటలను నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. రాష్ట్రంలో బీసీలకు పెద్ద పీట వేసేందుకు కులగణనకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని చెప్పారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తుంటే చంద్రబాబు కోర్టుకు ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారం కోసం వచ్చే టీడీపీ నాయకులను ఇదే అంశంపై నిలదీయాలని సూచించారు. పేదల సంక్షేమానికి జగనన్న ప్రభుత్వం శ్రీకారం చుడితే బాబు కోర్టులను ఆశ్రయించి అడ్డుకున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మంగళి కృష్ణ, హామీద్, చాంద్‌బాషా, నాయబ్, లాలు, రవూఫ్, అశోక్, పార్టీ పట్టణ అధ్యక్షుడు మన్సూర్, నాయకులు జబ్బార్, ఉస్మాన్‌బేగ్, కుర్వ శ్రీను, ఆర్ట్ శ్రీను, రమేష్, రవీంద్రారెడ్డి, డాక్టర్ రషీద్ పాల్గొన్నారు.

రైతులకు న్యాయం చేస్తాం



రైతులతో మాట్లాడుతున్న ఏపీడీ, సీయర్ క్వాలిటీ కంట్రోల్ అధికారులు

కొత్తపల్లి: మండలంలో గోకులం షెడ్లు నిర్మించుకున్న రైతులకు న్యాయం చేస్తామని ఏపీడీ అన్వరాబేగం, సీనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం ఉపాధి హామీ పథకం పీడీ ఆదేశాల మేరకు గోకుంలం షెడ్ల బిల్లుల మంజూరుపై రైతులను విచారించారు. ఏపీడీ మాట్లాడుతూ మండలంలో 2018లో 116 మంది రైతులు గోకులం షెడ్లను నిర్మించుకున్నారన్నారు. వాటికి పశువైద్యశాఖ, ఎస్‌ఆర్‌ఈజీఎస్ శాఖల ద్వారా సగం బిల్లులు మంజూరు కాగా..మిగిలిన సగం బిల్లులు రాలేదని 12 మంది రైతులు జిల్లా పీడీకి ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన వాటిపై విచారణకు ఆదేశించారన్నారు. ఇందులో భాగంగా క్వాలిటీ కంట్రోల్ అధికారులతో రైతులను విచారించామని, షెడ్లకు చెందిన మొత్తం బిల్లులు మంజూరయ్యాయని చెప్పారు. రైతులు బెనిఫీసరీ కాంట్రీబ్యూషన్ కింద కొంతమంది రూ.15వేలు, మరి కొందరు రూ.18 వేలు చెల్లించామని వాటిని కూడా తిరిగి ఇచ్చేలా చూడాలని అడిగారన్నారు. ఆ బిల్లులు ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు కావని పశువైద్యశాఖ వారు మంజూరు చేయాల్సి ఉందని చెప్పారు. రైతులు పశువైద్యాధికారులను సంప్రదించాలని సూచించారు. నివేదికలను ఉన్నతాధికారులకు అందజేస్తామని పేర్కొన్నారు.


భక్తులకు నాణ్యమైన సేవలందించాలి



మహా శివరాత్రి ఏర్పాట్లపై సమీక్షిస్తున్న చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ ఆజాద్

శ్రీశైలంటెంపుల్: మహా శివరాత్రి సందర్భంగా క్షేత్రానికి వచ్చే భక్తులకు నాణ్యమైన సేవలందించాలని చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ దేవదాయశాఖ జాయింట్ కమిషనర్ ఎస్.ఎస్.చంద్రశేఖర్ ఆజాద్ సూచించారు. శ్రీశైల మహాక్షేత్రంలో మార్చి 1 నుంచి 11వ తేదీ వరకు జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్షించారు. బుధవారం సాయంత్రం దేవస్థాన పరిపాలన భవనంలోని సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలైన సౌకర్యవంతమైన దర్శనం , మంచినీటి సరఫరా, పాతాళగంగలో పుణ్యస్నానాలకు ఏర్పాట్లు, తలనీలాలు సమర్పించే ఏర్పాట్లు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, వైద్యారోగ్యసేవలు, వాహనాల పార్కింగ్, పారిశుద్ధ్యం తదితర అంశాల గురించి చర్చించారు. ఆజాద్ మాట్లాడుతూ భక్తుల రద్దీకి అనుగుణంగా ఆయా ఏర్పాట్లు ఉండాలని అధికారులను ఆదేశించారు. కాలిబాటన వచ్చే భక్తులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని చెప్పారు. పాతాళగంగలో భక్తులు పుణ్యస్నానాలు చేసుకునేందుకు వీలుగా జల్లుస్నానాలు ఏర్పాటు చేయాలని, భక్తులకు అవసరమైన మందులు సిద్ధం చేసుకోవాలన్నారు. దేవస్థాన ఈఓ డి.పెద్దిరాజు, ఆత్మకూరు డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ ప్రసాద్, దేవస్థానంలోని అన్ని యూనిట్ విభాగాల అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షను వినియోగించుకోండి



వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న ఆసియామారిఫ్

ఆత్మకూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియామారిఫ్ పేర్కొన్నారు. పట్టణంలోని అర్బన్ కాలనీలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత వైద్య శిబిరం నిర్వహించారు.ఆమె మాట్లడుతూ పేద ప్రజలకు స్థానికంగా వైద్యసేవలు అందించాలని కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని చెప్పారు. స్థానికులకు 13 రకాల వైద్య పరీక్షలు చేసి మందులు ఉచితంగా అందజేశారు. మున్సిపల్ కమిషనర్ హరిప్రసాద్, డాక్టర్ సాజియా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

25నుంచి ప్రతిష్ఠోత్సవాలు

పగిడ్యాల: మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో దేవదాయ శాఖ నిధులతో పునర్నిర్మాణం చేపట్టిన శ్రీలక్ష్మీ చెన్నకేశస్వామి, ఆంజనేయస్వామి ఆలయాలు, ధ్వజ,శిఖర ప్రతిష్ఠ మహోత్సవాలు ఈనెల 25వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని ఈఓ ఏ.డీ. వెంకటరమణ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 25న ఉదయం 8 గంటల నుంచి గో పూజ, గణపతి పూజ, స్వస్తి పుణ్యాహావచనం, రుత్విగ్వరణం, పంచగవ్యప్రాశానం, రక్షాబంధనం, యాగశాల ప్రవేశం, మండప ప్రోక్షణం, షోడశ స్తభపూజణం, ప్రధాన సర్వతోభద్ర దేవతా కలశస్థాపన, నవగ్రహ దేవత కలశస్థాపన, యంత్రాలకు అభిషేకం, యంత్రపుష్పం, వాస్తు మంటపరాధన, 26న ప్రాతఃకాల పూజ, యంత్రవిగ్రహ పంచామృత అభిషేకాలు, జపాలు, ప్రధాన దేవతా హోమములు, 27న ప్రాతఃకాల పూజ, యంత్ర విగ్రహాలకు మన్యుసూక్త సహిత పంచశూక్తములతో పంచామృత అభిషేకం, మన్యుసూక్త హవనం, 28న యంత్రాలకు, విగ్రహాలకు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, 108 పురుష సూక్తులతో చెన్నకేశ్వస్వామికి అభిషేకం, ప్రతిష్ఠాంగ హోమాలు, 29న యంత్ర విగ్రహాలు, ధ్వజ స్తంభాలకు పంచామృతాభిషేకం తదితర కార్యక్రమాలు ఉంటాయని వివరించారు.

వేలాల్లో ఓంకారేశ్వరుడికి ఆదాయం



ఓంకారంలో వేలాలు నిర్వహిస్తున్న అధికారులు

మహానంది: ఓంకారం క్షేత్రంలో నిర్వహించిన బహిరంగ వేలాల ద్వారా శ్రీ గంగా ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి దేవస్థానానికి రూ.7,21,500 ఆదాయం వచ్చింది. ఓంకారంలో బుధవారం బహిరంగ వేలాలు నిర్వహించారు. 11 మంది వేలం డిపాజిట్లు చెల్లించి పాల్గొన్నారు. టెంకాయలు విక్రయించుకునేందుకు మద్దిలేటి రూ.6.12 లక్షలతో, పాదరక్షలు భద్రపరచుకునేందుకు బి.బాల సుంకన్న రూ. 80వేలు, ఐస్ క్రీమ్ విక్రయాలకు ఎస్.మద్దిలేటి రు 29,500లకు దక్కించుకున్నారు. పర్యవేక్షకుడిగా వెలుగోడు గ్రూపు దేవస్థానముల ఈఓ జనార్దన్, ఓంకారం ఈఓ ఎ.నాగప్రసాద్, ట్రస్ట్ బోర్డు చైర్మన్ విశ్వనాథరెడ్డి, ధర్మకర్తల మండల సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

తోటల సాగుపై దృష్టి సారించండి



మాట్లాడుతున్న ఏపీఓ రేష్మ

కొత్తపల్లి: మండలంలోని గ్రామాల్లో ఉద్యాన పంటల సాగుకు రైతులు ముందుకు రావాలని ఏపీఓ రేష్మ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఉపాధి హామీ పనులపై సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామంలో హార్టీకల్చర్‌లో భాగంగా 25 ఎకరాల పండ్లతోటల పెంపకాన్ని కచ్చితంగా రైతులు చేసుకునేలా చూడాలన్నారు. కూలీల సంఖ్యను పెంచాలని సూచించారు. అలాగే 2 సంవత్సరాలకు గాను పనులను గుర్తించాలని కోరారు. ఈ ఆర్థిక సంవత్సరానికి వంశాతం పనులు కల్పించాలన్నారు. ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

వెలుగోడు: ఈ నెల 25వ తేదీ అనంతపురం జిల్లా కదిరి హైస్కూల్ ఆవరణలో నిర్వహిస్తున్న బంజారాల సింహగర్జన సభను విజయవంతం చేయాలని ఆలిండియా బంజారా సేవా సంఘం నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు బి.సుధాకర్ నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం గుంతకందాల తండాలో గర్జన పోస్టర్లను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ గర్జన సభలో బంజారాలకు సంబంధించిన రాజకీయ విద్య , వైద్య, ఉద్యోగ సమస్యలపై చర్చించి వాటని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. సంఘం నాయకులు ఆర్ రవీంద్ర నాయక్, బిలావత్ స్వామి నాయక్, మల్లికార్జున్ నాయక్, లాలు నాయక్ పాల్గొన్నారు.

హుండీ కానుకల లెక్కింపు

శిరివెళ్ల: నల్లమల అటవీ ప్రాంతంలోని శ్రీ సర్వ నరసింహస్వామి ఆలయ హుండీల కానుకలను బుధవారం లెక్కించారు. స్వామి వారి ఉపాలయ హుండీ ద్వారా 41 రోజులకు సంబంధించి రూ.84,152 సమకూరింది. ప్రధాన ఆలయ హుండీ ద్వారా గతేడాది సెప్టెంబర్ 30 నుంచి నేటి వరకు రూ.3.58 లక్షలు లభించింది.

విద్యార్థికి గాయాలు

ఆళ్లగడ్డ: స్థానిక వైపీపీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం బుధవారం ఓ విద్యార్థిపై చేయి చేసుకోవడంతో స్వల్పంగా గాయపడినట్లు తెలిసింది. పాఠశాల గోడలకు రంగులు వేయాలని హెచ్‌ఎం విద్యార్థులను ఆదేశించడంతో రంగులు వేస్తుండగా అందులో ఓ విద్యార్థి రంగులు వేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని ఆగ్రహంతో బెత్తంతో కాళ్లపై కొట్టడంతో స్వల్పంగా గాయపడగా సహచర విద్యార్థులు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స చేయించినట్లు సమాచారం.

నీటి సమస్యకు పరిష్కారం

మిడుతూరు: స్థానిక బ్రాహ్మణవీధి, యరభం వీధి, మంగళి పేట, చాకలి పేట కాలనీల్లో 20 రోజుల నుంచి నీటి సమస్య తీవ్రంగా ఉంది. ఈ విషయమై స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ గంగావతికి ఆయా కాలనీవాసులు నీటి సమస్య పరిష్కరించాలని రెండు రోజుల క్రితం విన్నవించారు. స్పందించిన ఎంపీడీఓ నీటి సమస్యను పరిష్కరించాలని ఈఓఆర్డీ, పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్‌కు ఆదేశించారు. కాలనీలకు సరఫరా అయ్యే పైపులైన్‌లో రాళ్లు, చెత్త, చెదారంతో నిండి ఉండటంతో తొలగించి పైపులైన్ మరమ్మతులు చేశారు. దీంతో బుధవారం యథావిధిగా కాలనీలకు నీరు సరఫరా అయ్యింది. నీటి సమస్యను పరిష్కరించడంతో ఆయా కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

టార్పాలిన్ల అందజేత

వెలుగోడు: పట్టణంలోని జెడ్పీ హైస్కూల్‌కు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ 4 టార్పాలిన్ పట్టాలను బుధవారం అందజేశారు. విదార్థుల సౌకర్యార్థం అందజేసినట్లు సొసైటీ సభ్యులు మునిరుద్దీన్, చాంద్‌బాషా తెలిపారు. పాఠశాల హెచ్‌ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయులు రవిశంకర్, అహ్మద్ హుసేన్, మొయినుద్దీన్, ఇర్ఫానుల్లా, అజీస్ పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు

- మినుము పంటను పరిశీలించిన డాట్ సెంటర్ శాస్త్రవేత్తలు
- నకిలీ విత్తనాలతో నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేసిన రైతు



మినుము పంటను పరిశీలిస్తున్న సీనియర్ శాస్త్రవేత్త బాలాజీనాయక్

జూపాడుబంగ్లా: మినుము పంటలో ముందస్తు సస్యరక్షణ చర్యలు చేపడితే చీడ, పీడల నుంచి విముక్తి పొంది అధికదిగుబడులు సాధించవచ్చునని డాట్ సెంటర్ సీనియర్ సైంటిస్టు బాలాజీ నాయక్ తెలిపారు. బుధవారం పారుమంచాల రోడ్డులోని మధు అనే రైతు సాగుచేసిన మినుము పంటను పరిశీలించారు. రైతు నందికొట్కూరు పట్టణంలోని పల్లవి సీడ్స్ అనే విత్తనాల దుకాణంలో కొనుగోలు చేసిన నేషనల్ సీడ్స్ మినుము విత్తనాలను సాగు చేయగా పంటకు పల్లాకు తెగులు వ్యాపించి పూత, పిందె లేకపోవయింది. దీంతో తాను నకిలీ విత్తనాలతో మోసపోయాయని దుకాణం దారుడు, విత్తనాల కంపెనీ యాజమాన్యానికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయినా వారు స్పందించలేదని సైంటిస్టుల వద్ద ఆవేదన వ్యక్తం చేశాడు. వారు పంటను పరిశీలించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తాము ఫీల్డ్‌విజిట్‌లో భాగంగా మాత్రమే మధు సాగుచేసిన మినుము పంటను పరిశీలించినట్లు తెలిపారు. పంటలో అధికంగా పల్లాకు తెగులుతో పాటు పూత, పిందె లేనట్లుగా గుర్తించినట్లు చెప్పారు. విత్తనం ఉత్పత్తి చేసే దాన్ని బట్టి ఇక్కడి వాతావరణ పరిస్థితులను, తెగుళ్లను తట్టుకునేలా తయారుచేయాలన్నారు. రైతు వ్యవసాయ అధికారులకు పిర్యాదు చేస్తే అగ్రికల్చర్ యూనివర్సిటీ అధికారులు కమిటీని వేసి పంటసాగుపై వాస్తవాలు వెలికితీస్తారన్నారు. డాట్ సెంటర్ ఏఓ ప్రభావతమ్మ, తంగడంచ ఆర్బీకే వీహెచ్‌ఏ వెంకటేశ్వర్లు ఉన్నారు.



మహాకుంభాభిషేకంలో భాగంగా మల్లన్నను దర్శించుకున్న ఎంపీ పోచా, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి

అదనపు కట్నం వేధింపులే కారణం

- పోలీస్‌స్టేషన్‌లో మృతురాలి తల్లి ఫిర్యాదు

కర్నూలు (అర్బన్): అదనపు కట్నం తీసుకురావాలని అత్త, మామ, భర్త, మరిది వేధింపుల కారణంగానే తమ కూతురు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందని నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం సంజీవనగర్ తాండాకు చెందిన మేఘావత్ రత్నాలు బాయి కర్నూలు మూడో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసింది. తమ కూతురు శిరీష బాయిని 2023 జూన్ 14న కర్నూలు నగరంలోని గణేష్ నగర్‌కు చెందిన తిరుపాల్ నాయక్ పెద్ద కుమారుడు శ్రీకాంత్ నాయక్‌కు ఇచ్చి వివాహం చేశామన్నారు. భర్త శ్రీకాంత్‌నాయక్, అత్త రుక్మిణి బాయి, మామ తిరుపాల్ నాయక్, మరిది పురేంద్ర నాయక్ అదనపు కట్నం కోసం తన కుమార్తెను మానసికంగా, శారీరకంగా వేధించారని తెలిపింది. ఏడు నెలల గర్భంతో ఉన్న తన కూతురు ఈనెల 21న రాత్రి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందని ఫిర్యాదులో పేర్కొంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రేపటి నుంచి హ్యాండ్ బాల్ పోటీలు

నంద్యాల(న్యూటౌన్): ఈనెల 23, 24 తేదీల్లో పట్టణంలోని డాక్టర్ రామలింగారెడ్డి మహిళా డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో రాష్ట్రస్థాయి మహిళా హ్యాండ్‌బాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజింగ్ కమిటీ ప్రతినిధులు నిమ్మకాయల సుధాకర్, మహబూబ్ బాషా, రాజ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం వారు మట్లాడుతూ హ్యాండ్ బాల్ పోటీలను ఎస్పీ రఘువీర్‌రెడ్డి ప్రారంభిస్తారని, పోటీలు లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిన నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతిభ చూపిన క్రీడాకారులను రాష్ట్ర జట్టుకు ఎంపిక చేస్తారన్నారు.

నేడు రేనాటి సూర్యచంద్రుల సంస్మరణ సభ

నంద్యాల(వ్యవసాయం): ప్రథమ స్వాతంత్ర్య సమర యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి, కలియుగ దాన కర్ణుడు బుడ్డా వెంగళరెడ్డి సంస్మరణ సభను గురువారం ఏర్పాటు చేస్తున్నట్లు రేనాటి సూర్యచంద్రుల స్మారక సమితి సభ్యులు కర్నాటి రామకృష్ణారెడ్డి, అంతర్జాతీయ విశ్రాంత శాస్త్రవేత్త డాక్టర్ రవీంద్రనాథ్ బుధవారం తెలిపారు. స్థానిక రామకృష్ణ డిగ్రీ కాలేజీ వివేకానంద ఆడిటోరియంలో సాయంత్రం 5గంటలకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమానికి ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, జిల్లాలోని ఎమ్మెల్యేలు పాల్గొంటారని వివరించారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం



మాట్లాడుతున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. సునీత

నందికొట్కూరు: లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ ఎస్ఎం బాషా, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. సునీత అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ లయన్స్ సహకారంతో లయన్స్ క్లబ్ నూతన శాఖ అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మాతృభాష మనోవిజ్ఞానానికి బాటలు వేయడానికి రహదారి లాంటిందన్నారు. క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.